

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 29-11-2026 పేజీలు : 16



MCRHRD లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్వతంత్ర మైక్రోఫిన్ వ్యవస్థాపకురాలు, యువ పారిశ్రామికవేత్త అనన్య బిర్లా.

తెలంగాణ రైజింగ్ కు పూర్తి మద్దతు తెలిపిన అనన్య బిర్లా ఈ సందర్భంగా డిసెంబర్ 7,8, 9 తేదీలలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనాల్సిందిగా అనన్య బిర్లాను ఆహ్వానించిన సీఎం, తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన అనన్య బిర్లా.

'ఖేలో ఇండియా'

క్రీడలను గొప్పగా నిర్వహించాలి

- రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- టార్చ్ ర్యాలీని విజయవంతం చేయాలి



మహబూబ్‌నగర్ : దేశమంతటా తెలంగాణ పేరు మారుమ్రోగేలా ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026ను గొప్పగా నిర్వహించాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎ. సోని బాలాదేవి తదితరులతో కలిసి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రి వాకిటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం గచ్చిబౌలి కమాండ్ కంట్రోల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలెక్టర్ కార్యాలయం వి.సి. హాల్ నుండి హాజరయ్యారు.

ఖేలో ఇండియా పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వడం ఎంతో గర్వకారణమని, అన్ని స్థాయిలలో అధికారులు పరస్పర సమన్వయంతో ఈ పోటీలను ఘనంగా నిర్వహించి, భవిష్యత్తులో ఒలింపిక్స్ స్థాయి అంతర్జాతీయ పోటీల నిర్వహణకు ఖేలో ఇండియా పోటీలను వేదికగా మలచుకోవాలని హితవు పలికారు. పోటీలలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టార్చ్ ర్యాలీని ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రతి జిల్లాలో విజయవంతంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతి ఒక్కరికీ ఖేలో ఇండియా క్రీడా పోటీల గురించి తెలిసేలా కృషి చేయాలన్నారు. క్రీడా పోటీలు జరిగే వేదికలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులను ప్రభుత్వం ఇప్పటికే వారికి అందజేసిన స్పోర్ట్స్ యూనిఫాంలతో తరలించి వారు క్రీడలను తిలకించేలా

6 పేజీలో...

వడ్ల కొనుగోలు చేపట్టాలని
రైతుల ధర్నా రాస్తారోకో



3 పేజీలో...

కాంగ్రెస్ ప్రజా పాలనలో పేద ప్రజల అభ్యున్నత కోసమే మా పాలన

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



7 పేజీలో...

మత్తుకు దూరం.. క్రీడలే యువతకు ఆధారం

- డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్
- 2026. 7,000 మందికి పైగా క్రీడాకారులు..
- 27 పోటీ క్రీడాంశాలు, 2 ప్రదర్శన క్రీడాంశాలు.
- 6 నగరాలు.. 20 వేదికల్లో జాతీయ స్థాయి క్రీడా సంబరం

8 పేజీలో...

కాటారం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కాళేశ్వరం జోన్

– డీఐజీ అంబర్ కిషోర్ ఝా

కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కాటారం పోలీస్‌స్టేషన్‌ను శనివారం కాళేశ్వరం జోన్-× డీఐజీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.



9 పేజీలో...

రామ్ టేక్ లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

ముఖ్య అతిథిగా పాల్గొని దంపతులను ఆశీర్వదించిన రావుల గంగారెడ్డి



ముధోల్, నవంబర్ 28: విజన్ ఆంధ్ర :ముధోల్ మండలం రామ్‌టెక్ గ్రామానికి చెందిన బైరోళ్ల మమత--సాయినాథ్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ, ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల గంగారెడ్డి హాజరై, నూతన గృహంలోకి అడుగుపెట్టిన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సొంతింటి కల నెరవేరడం పేద కుటుంబాలకు ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. గంగాధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ సర్పంచ్ భుజంగరావు పటేల్, మాజీ ఉపసర్పంచ్ భోజరామ్, స్థానిక నాయకులు భూమన్న, వాజిద్, గణేష్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ఎంట్రెన్స్ టెస్ట్ విద్యార్థులకు పండ్లు, పులహోర పంపిణీ



కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర):

జవహర్ నవోదయ విద్యాలయం లో ఆరవ తరగతి ఎంపిక ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులకు కాటారంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు బీరెల్లి అంజయ్య, పులి అశోక్, గాదె రమేశ్ సంయుక్తంగా తమ ఔదార్యాన్ని చాటారు. విద్యార్థులకు పులిహోర, అరటి పండ్లు, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశ పరీక్షకు హాజరైన 165 మంది బాలబాలికలకు పంపిణీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులను గారేపల్లి బస్ స్టాప్ నుంచి ప్రవేశ పరీక్ష కేంద్రం వరకు మోటార్ సైకిల్ పై విద్యార్థులను వారి తల్లిదండ్రులను చేరవేశారు. విద్యార్థి దశలో ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని వారు విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీదేవి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుళ్లు, అంగన్వాడీ టీచర్ విమల, హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ విజయలక్ష్మి, జర్నలిస్టులు సిరిసిల్ల నరేష్ , సాగర్, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుట్టిన ప్రతి వ్యక్తికి ఆర్మీ శిక్షణ అవసరసమే - మాజీ అధికారి



బాల్కొండ (నిజామాబాదు) విజన్ ఆంధ్ర నవంబర్ 28:-హిందూ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తికి నిర్భంద ఆర్మీ శిక్షణ అవసరసమేనని యన్. సి. సి.(ఆర్మీ)మాజీ ప్రథమ అధికారి బాల్కొండకు చెందిన బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు అన్నారు.దేశంలో ప్రస్తుతం పరిస్థితుల దృశ్య పుట్టిన ప్రతి విద్యార్థికి నిర్భంద సైనిక శిక్షణ ఉండేటట్లు కేంద్రం చొరవ చుపాలని అయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇందుకు సంబదించిన వివరాలు ఇలా ఉన్నాయి.కామారెడ్డి జిల్లా బిక్నూర్ రైల్వే స్టేషన్ సమీపం లో 223/12 (టి)బెటాలియన్, నిజామా బాదు ఆధ్వర్యం లో గత రెండు సంవత్సరాల నుండి (100) మంది యన్. సి.సి (ఆర్మీ)శిక్షణ పూర్తి చేసు కుని ఫిబ్రవరి 2027 లో తుది పరీక్షలకు హాజరయ్యే అభ్యర్యుల డ్రిల్ పరేడ్ ను పర్యవేక్షించాలని బిక్నూర్ యూనిట్ అధికారి ఏ.రవి కుమార్ విజ్ఞప్తి మేరకు బాల్కొండకు చెందిన బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు శుక్ర వారం రోజు సాయంత్రం బిక్నూర్ కు వెల్లి గత రెండు సంవత్సరాల ఎన్. సి.సి ఆర్మీ శిక్షణ పొందిన విద్యార్థ ల డ్రిల్ పరెడ్ ను పరిశీలన చేసారు.గత రెండు సంవ త్సరాలనుండి శిక్షణ పొందుతూ తుది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షల్లో ప్రాక్టికల్ లో వివిధ మెళకువల గురించి, శిక్షణ పొందే అభ్యర్థ లకు నర్సింగ్ రావు పలు సూచ నలను చేసారు.అనంతరం బిక్నూర్ యూనిట్ అధికారి నరేష్ మట్లాడుతూ యన్. సి.సి (ఆర్మీ) లో (18) సంవ త్సరాలపాటు సేవలను అందించి ప్రథమ అధికారి హోదాలో రిటైర్డ్ అయిన బాల్కొండకు చెందిన బి. ఆర్. నర్సింగ్ రావు సేవల్ని గుర్తు చేస్తూ నర్సింగ్ రావు ఆధ్వర్యం లో ఎన్. సి.సి ఆర్మీ శిక్షణ పొందిన విద్యార్థుల నేడు ఆర్మీ నేవీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యో గాల్లో, రెవెన్యూ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ గ కొందరు, ఉద్యోగా లు చేస్తున్నారని,అలాగే ప్రస్తుతం శిక్షణ పొందే ప్రతి ఒక్కరూ శిక్షణలో దృఢ సంకల్పం తో ఆత్మ ధైర్యంతో ముందుకు వెల్లి దేశ సేవ చేయడానికి ఆర్మీ,నేవీ,ఎయిర్ ఫోర్స్ లో చేరుతాను అని ప్రతి ఒక్కరూ పూనుకోవా లని బిక్నూర్ యూనిట్ అధికారి ఏ. రవికుమార్ విజ్ఞప్తి చేసారు.

రోడ్డు ప్రమాద బాధితురాలికి రూ.2 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

- మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి చొరవతో మంజూరు



బైంసా, నవంబర్ 28: విజన్ ఆంధ్ర : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందిన బైంసా పట్టణానికి చెందిన బన్సోడె శాలినికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సుమారు రూ.2 లక్షల చెక్కును ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి అందజేశారు.బన్సోడె శాలిని కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రగాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో ఆమెకు చికిత్స నిమిత్తం సుమారు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చయింది. ఈ విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సుమారు రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు చెక్కును బాధితురాలికి అందజేశారు. సీఎం సహాయ నిధి చెక్కు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మాల మహానాడు అధ్యక్షుడు డోంగ్రే భీంరావు, దళితనంద్ బన్సోడే, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు, సర్పంచ్ చరణ్, మాజీ సర్పంచ్ మక్బుల్, నరేష్, శంకర్ పాటిల్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ పాటిల్, ఉప సర్పంచ్ రమేష్, పుండాలిక్, రమేష్, విఠల్ గొడసేరా తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రజా ట్రస్ట్ విద్యా సహాయం

- ముధోల్‌లో పలు పాఠశాలల్లో పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ



ముధోల్, నవంబర్ 27: విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా ముధోల్ గ్రామంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సహాయ కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్‌రావు పాటిల్ నేతృత్వంలో విద్యార్థులకు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ముధోల్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రవీంద్ర ప్రైవేట్ పాఠశాల, శిశుమందిర్ పాఠశాల, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, ఎంజేపీటీబీసీడబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.విద్యార్థులు పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని, ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్‌రావు పాటిల్ ఆకాంక్షించారు.విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో ప్రజా ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్‌రావు పాటిల్‌కు పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

వడ్ల కొనుగోలు చేపట్టాలని
రైతుల ధర్నా రాస్తారోకో



విజన్ ఆంధ్ర హత్నూర :వడ్ల కనుగోలు చేపట్టాలని హత్నూర మండల సిరిపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులు రోడ్డుపై కేటాయించి నిరసన వ్యక్తం చేశారు రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను రైతులు డిమాండ్ చేశారు ఈ ధర్నాలో సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ బిఆర్ఎస్ నాయకులు నవరత్నం రెడ్డి నాగేష్ గౌడ్ పాండు గౌడ్ ఆందోల్ దేవరాజ్ వాడు సభ్యులు మహిపాల్ గోపాల్ మహేష్ శ్రీనివాసగౌడ్ గాజుల రాజు కొటాల పల్లవి వెంకటరెడ్డి రామిరెడ్డి నీరుడు మావయ్య తదితరులు పాల్గొన్నారు

పూలే విగ్రహ ఏర్పాటుకు పదేళ్లుగా అనుమతులేవీ?

2027 ఏప్రిల్ 11న పూలే 200వ జయంతి నాటికైనా విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి: నరెడ్ల శ్రీనివాస్

మంచిర్యాల (క్రైమ్), నవంబర్ 28, విజన్ ఆంధ్ర: గత పది సంవత్సరాలుగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకపోవడం బీసీ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనమని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం మంచిర్యాల పట్టణంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో పూలే 136వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఆయన విగ్రహాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసేందుకు పదేళ్లుగా వినతిపత్రాలు ఇస్తున్నా ఫలితం లేకపోవడం శోచనీయమన్నారు. గత మున్సిపాలిటీలో, ప్రస్తుత కార్పొరేషన్‌లో మెజారిటీ బీసీ ప్రజాప్రతినిధులే ఉన్నా, వారు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించకపోవడం వల్లే పట్టణ నడిబొడ్డున పూలే విగ్రహం ఏర్పాటు కాలేదని ఆరోపించారు.

?ఇప్పటికైనా ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో స్పందించి 2027 ఏప్రిల్ 11న పూలే 200వ జయంతి నాటికి విగ్రహం ప్రతిష్ఠించేలా వెంటనే స్థల కేటాయింపు, కౌన్సిల్ తీర్మానం, ప్రభుత్వ



అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న బీసీ సమాజం సహనాన్ని పరీక్షించవద్దని, అనుమతులు ఇవ్వకపోతే చేపట్టే ఉద్యమ కార్యాచరణకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, బెర ప్రభాకర్, తుల మధు, కోట సుధాకర్, బీసీ సమాజ్ జిల్లా నాయకులు కర్ణకంటి రవీందర్, జక్కుల రవీందర్, ఎండీ లతీఫ్, పెద్దపల్లి సూరయ్య, సంద ప్రభాకర్, గుండ్ల లక్ష్మణ్, తోటకూర శ్రీనివాస్, ముదెపల్లి రమేష్, వేముల నాగరాజు, తాటిపాముల సమ్మయ్య, గుమ్ముల శ్రీనివాస్, కొండు రాజు, శ్రీధర్ రాజ్, గుమ్మల సుదర్శన్, ఎండీ అజీమ్, మర్యాద సురేష్ తదితరులు పాల్గొన్నారు

మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి

– ఆదర్శ మహిళలతో విద్యార్థినుల ముఖాముఖి' కార్యక్రమంలో విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన డాక్టర్ ప్రియాంక

మల్హర్ నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ మోడల్ స్కూల్ ఎడ్లపల్లిలో పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా 'ఆదర్శ మహిళలతో విద్యార్థినుల ముఖాముఖి' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 'మహిళా సాధికారత – లింగ సమానత్వం' అనే అంశంపై మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థిని డాక్టర్ ప్రియాంక 8, 9, 10, 11, 12 తరగతుల విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, విద్యార్థినులు కూడా ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. పాఠశాల స్థాయిలోనే చదువుకు పటిష్టమైన పునాది ఏర్పడుతుందని, ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకుంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు.తాను విద్యార్థి దశలో అనుసరించిన చదువు ప్రణాళిక, ఫార్మకాలజీ రంగంలో డాక్టర్‌గా ఎదిగిన ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఫార్మకోగ్నసీ, ఫార్మకాలజీ, ఔషధాల తయారీ విధానం, ఔషధాల అవసరం, మోతాదులు, వైద్య మరియు పారామెడికల్ కోర్సుల ప్రాధాన్యత గురించి వివరించారు. తాను ఈ స్థాయికి చేరుకోవడానికి పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ శివశంకర్ సార్ అందించిన ప్రేరణ ఎంతో దోహదపడిందని గుర్తుచేశారు.



ప్రతి ఉపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకోవాలని, గురువుల బోధనలే విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. సహ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమ పాఠశాల పూర్వ విద్యార్థిని, ఆదర్శ మహిళ డాక్టర్ ప్రియాంకను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయులందరూ ఆశీస్సులు, అభినందనలు తెలియజేశారు.

తాడిచెర్లలో లబ్ధిదారులకు
సీఎంఆర్ చెక్కుల పంపిణీ

- మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు చెక్కులు అందజేత

- సర్పంచ్ బండి స్వామి,



గ్రామంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి స్వామి, వార్డు సభ్యుడు ఇందారపు చంద్రయ్య, మాజీ వార్డు సభ్యుడు సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల సమ్మయ్య, గంగయ్య పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.చెక్కులు పొందిన లబ్ధిదారుల వివరాలు, మేనం నారాయణ – రూ.39,000, సిద్ధుల నరూవ – రూ.40,000,ఇందారపు రాజమల్లు -- రూ.47,500, బోడ నీల రూ.35,000,మొత్తం నలుగురు లబ్ధిదారులకు రూ.1,61,500 విలువైన సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రేవంత్ రెడ్డికి బీజేపీని విమర్శించే హక్కు లేదు

-సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విట్టల్

పెద్ద శంకరంపేట్, నవంబర్ 28: విజన్ ఆంధ్ర: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపిని విమర్శించే హక్కు లేదని సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు. శనివారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ముగ్గురు ఎమ్మెల్సీలు భారతీయ జనతా పార్టీ నుండి గెలుపొందిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో సైతం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. బీజేపీ ఎక్కడుందో ఎన్నికల ఫలితాలే



సమాధానం చెబుతాయని, ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని అంతర్గత సమస్యలు, ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో పేట మండల బీజేపీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ, నాయకులు బోలా శంకర్,అంజయ్య. ధ్రువ కుమార్ సుకుమార్. ఆతదితరులు పాల్గొన్నారు.



చౌటకూర్‌లో ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు

ఘనంగా భూమిపూజ

- భూగర్భ జలాల సంరక్షణే లక్ష్యంగా వివిజి రామ్ జీ కార్యక్రమం ప్రారంభం

- నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి

చౌటకూర్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల కేంద్రంలో వివిజి రామ్ జీ కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శనివారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో భూగర్భ జలమట్టాల పెంపు, వర్షపు నీటి సంరక్షణ ప్రధాన లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భూమిపూజ కార్యక్రమంలో మొత్తం 50 ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలంలో కురిసే వర్షపు నీరు వృథాగా మురుగు కాలువల ద్వారా బయటకు పోకుండా, ఇంకుడు గుంతల ద్వారా నేరుగా భూమిలోకి ఇంకేలా శాస్త్రీయ చర్యలు తీసుకోవడం వల్ల గ్రామంలో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరులను కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకమని ఆయన అన్నారు. భవిష్యత్తులో వేసవి కాలంలో తాగునీరు, సాగునీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత నిర్మించుకోవడం ద్వారా గ్రామాన్ని జలకళతో సస్యశ్యామలంగా మార్చుకోవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, వార్డు సభ్యులు బాల్, గోరేమియా, చక్రపాణి, అశోక్, దమ్మి కిట్టు, పేట గంగారం, అనురాధలతో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆకస్మిక మృతి



- పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం.. గ్రామంలో విషాదఛాయలు

మల్హార్ నవంబర్ 28(విజన్ ఆంధ్ర): మండలంలోని కొండంపేట గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్యామ్ (48) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన అంబులెన్స్‌లో భూపాలపల్లిలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన శ్యామ్ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటూ జీవనం సాగిస్తున్న ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబం ఆధారాన్ని కోల్పోయింది. కుటుంబ పోషణకు ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.ఉన్నట్టుండి చోటుచేసుకున్న ఈ ఘటనతో కొండంపేట గ్రామంలో విషాదఛాయలుఅలుముకున్నాయి. శ్యామ్ మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబ పరిస్థితిని పరిశీలించి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రామవరం గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 28 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం ఆధ్వర్యంలో అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.3,22,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందన్నారు.ఆపద సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లింగాల కనకయ్య, వార్డు సభ్యులు లింగాల



సురేష్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, ఉపేందర్, రాజు,నాగేష్, పొన్న నరసయ్య, గజ్జల మధుసూదన్, శేరి రాజయ్య, బోనగిరి యాదయ్య, లింగాల రాజయ్య, బుర్ర రవి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా ఫూలే ఆశయాల సాధనే మన లక్ష్యం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 28 : మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతి పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే బాలికల గురుకుల పాఠశాలలో తెలంగాణ బీసీ ఐక్యవేదిక కన్వీనర్ మార్క అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్క అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా ఫూలే భారతదేశ సామాజిక చరిత్రలో విద్యా విప్లవానికి పునాది వేసిన మహనీయుడని కొనియాడారు.ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధి, అణగారిన వర్గాల అభ్యున్నతి, కుల వివక్ష నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.మహిళలు విద్యకు దూరంగా ఉన్న కాలంలోనే సావిత్రిబాయి ఫూలేతో కలిసి బాలికల విద్య కోసం పాఠశాలలను ప్రారంభించి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. బాల్యవివాహాల నిర్మూలన, వితంతు



వివాహాల ప్రోత్సాహం, మహిళలకు సమాన హక్కులు, ప్రతి ఒక్కరికీ విద్య అందాలనే లక్ష్యంతో నిరంతరం పోరాటం చేశారని అన్నారు. విద్య ద్వారానే సమాజంలో అజ్ఞానం, అసమానతలు, కుల వివక్షను రూపుమాపవచ్చని ఫూలే బలంగా విశ్వసించారని పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిబా ఫూలే ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీ మరియు అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యా అవకాశాల విస్తరణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధితో పాటు విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు,యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ దండి లక్ష్మి,వైస్ చైర్మన్ చిత్తారి పద్మ ,గ్రంథాలయ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, జేసి చైర్మన్ కవల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ డ్యాగల సారయ్య, పాఠశాల ప్రిన్సిపల్ వీణ చందన,జిల్లా ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజ్ కుమార్,చిత్తారి రవీందర్ నాయిని రజిత నాయకులు ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు, బీసీ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బెంబెరలో భారీగా గంజాయి సాగు గుర్తింపు

- మూడు పొలాల్లో 300 వరకు గంజాయి మొక్కలు గుర్తింపు.. డాగ్స్ స్క్వాడ్‌తో గంజాయి స్వాధీనం





తానూర్ , నవంబర్ 28 : విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పర్యవేక్షణలో గంజాయి అక్రమ సాగుపై పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. తానూర్ మండలం బెంబెర గ్రామ పరిధిలోని మూడు వ్యవసాయ పొలాల్లో పత్తి పంట మధ్య సుమారు 250 నుంచి 300 గంజాయి మొక్కలను గుర్తించారు.భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈ తనిఖీల్లో ఒక పొలంలో గంజాయి మొక్కలను కోసి విక్రయానికి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు. అలాగే ఇంటి వెనుక పొలంలో దాచిన గంజాయిని డాగ్స్ స్క్వాడ్ సహాయంతో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు, నిల్వపై ప్రత్యేక పోలీసు బృందాలతో తనిఖీలు కొనసాగుతున్నాయని, మరింత గంజాయి బయటపడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. రెండు రోజుల క్రితం మామడ మండలంలో రెండున్నర ఎకరాల్లో గంజాయి సాగును గుర్తించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి సాగు, విక్రయాలకు పాల్పడితే ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ ఆపరేషన్‌లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, ప్రొబేషనరీ డీఎస్పీలు గజారే సంగీత, చట్టు భవాని, ముధోల్ సీఐ రవీందర్ నాయక్, ఆర్ఎస్ఐలు రాకేష్, విజయ్, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ప్రచారం

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, నవంబర్ 28, (విజన్ ఆంధ్ర) :

చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అసత్య ప్రచారం చేస్తున్నాడని దేవస్థాన పాలకమండలి సభ్యులు ధ్వజమెత్తారు. శనివారం చిల్పూరు మండలంలోని పల్లగుట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మకర్తల మండలి సభ్యులు మాట్లాడుతూ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో చిల్పూరుగుట్ట దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. చైర్మన్ శ్రీధర్ రావు చొరవతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు దేవస్థాన భూమి14 ఎకరాలు, గుట్ట పరిసర ప్రాంతాల్లో సానిటేషన్, ఎలక్ట్రిసిటీ, త్రాగునీటి



సౌకర్యం, బ్రహ్మోత్సవాలు, ఉత్తర ద్వార దర్శనం, గుట్టపైకి మెట్ల నిర్మాణం, భక్తులకు మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. భక్తి భావంతో పాటు సేవా దృక్పథంతో ఆలయ అభివృద్ధికి భారీ ప్రణాళికలు రూపొందిస్తూ భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. చిల్పూరుగుట్ట దేవస్థానం అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, దేవస్థాన పాలకవర్గం సమన్వయంతో కృషి చేస్తూ భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలకు, భక్తులకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాలని, రాజకీయ విమర్శల కంటే పుణ్యక్షేత్ర అభివృద్ధికి సహకరించడం ముఖ్యమని అన్నారు. ఈకార్యక్రమంలో దేవస్థాన డైరెక్టర్లు ఎనగందుల రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, దారం రాజన్ బాబు, గొల్లపల్లి వాసు, గూడెల్లి అరుణ, పుల్యాల నారాయణ రెడ్డి, బి కుమారస్వామి, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాఫెడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

50 మందికి పైగా స్వచ్ఛంద రక్తదానం

వెంకటాపురం నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఆపదలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడేందుకు తమ వంతు సహకారం అందించారు.

ఈ కార్యక్రమానికి ఎదిర పీహెచ్‌సీకి డాక్టర్ ఆశిష్ పాల్గొని రక్తదానం యొక్క ప్రాముఖ్యతను, రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. రక్తం అవసరమైన సమయంలో సకాలంలో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కాఫెడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ కె. లూర్దు రాజు



మాట్లాడుతూ, “రక్తదానం అనేది కేవలం ఒక సామాజిక సేవ మాత్రమే కాదు, మరొకరికి జీవితాన్ని అందించే గొప్ప మానవతా కార్యక్రమం. మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ఆపదలో ఉన్న ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంది. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా మానవత్వంతో ఒకరికొకరు సహాయం చేసుకోవాలి. ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతగా రక్తదాన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. సుమారు 50 మంది ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో అభినందనీయం. భవిష్యత్తులో కూడా ప్రజల్లో ఆరోగ్యంపై, రక్తదానంపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను కాఫెడ్ సంస్థ కొనసాగిస్తుంది” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల తహసీల్దార్ వేణుగోపాల్, మండల హెచ్ఈఓ కోటిరెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది ,టెక్నికల్ సూపర్‌వైజర్ ఆదినారాయణ, సుమంత్, అనంత్ రామ్, శృతి, ప్రసన్న, చేయూత ఫౌండేషన్ సభ్యులు, అయ్యప్ప టీమ్ సభ్యుడు విజయ్ సూర్య , కోఆర్డినేటర్లుజి. హనుమంత్,జి. కామేష్ కాఫెడ్ యానిమేటర్లు నరేష్, ప్రశాంత్, పద్మ, ఉష, ప్రసాద్, స్వరూప, దీపారాణితో పాటు కాఫెడ్ సిబ్బంది కృష్ణ, కిషోర్, సుజల తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి బీజేపీని విమర్శించే హక్కు లేదు



-సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విట్టల్

పెద్ద శంకరంపేట్, నవంబర్ 28: విజన్ ఆంధ్ర: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపిని విమర్శించే హక్కు లేదని సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షుడు కోణం విట్టల్ అన్నారు. శనివారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ముగ్గురు ఎమ్మెల్సీలు భారతీయ జనతా పార్టీ నుండి గెలుపొందిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో సైతం భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు.

బీజేపీ ఎక్కడుందో ఎన్నికల ఫలితాలే సమాధానం చెబుతాయని, ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని అంతర్గత సమస్యలు, ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో పేట మండల బీజేపీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ, నాయకులు బోలా శంకర్,అంజయ్య. ధ్రువ కుమార్ సుకుమార్. ఆతదితరులు పాల్గొన్నారు.

జడికల్‌లో వైభవంగా శ్రీ వీరాచల రామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవం

- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- భక్తజన సందోహంతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం.. భక్తిపారవశ్యంలో మునిగిన భక్తులు

- ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

లింగాల గణపురం నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జడికల్ శ్రీ వీరాచల రామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ దివ్య వేడుకను తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రమైంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి స్వామివారికి సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడికల్ క్షేత్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, గత మూడేళ్లలో ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ.3 కోట్ల నిధులు కేటాయించామని తెలిపారు. జనగామ నుంచి జడికల్ వరకు రూ.8.30 కోట్ల వ్యయంతో నూతన రహదారి నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ఆలయ



అభివృద్ధిలో దాతలు కూడా భాగస్వాములై స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం బాలరాజు గౌడ్, స్థానిక సర్పంచ్ మమత సంపత్, ఆర్డీవో గోపీరామ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ అర్చకులు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

'ఖేలో ఇండియా' క్రీడలను గొప్పగా నిర్వహించాలి

చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులు గుర్తెరిగి స్ఫూర్తి పొందుతారని అన్నారు. అదేవిధంగా యువతను, ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములు చేయాలని మంత్రి శ్రీహరి సూచించారు.

ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, క్రీడా సామగ్రి విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, అదే సమయంలో క్రీడాకారులు, వారి వెంట వచ్చే సపోర్టింగ్ స్టాఫ్ భద్రత, వసతి, భోజనం ఇత్యాది సౌకర్యాల కల్పనలో లోటు ఉండకుండా పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. క్రీడా వేదికలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా సిద్ధం చేయాలని అన్నారు.

యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ.వాణీ ప్రసాద్ ఖేలో ఇండియా పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ, పోటీలు సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, హన్మకొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు అందరూ సమిష్టి కృషితో విజయవంతం చేయాలని అన్నారు. యువతను క్రీడల వైపు మళ్లించేందుకు ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ముఖ్య సాధనంగా మలుచుకోవాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ఈ ఈవెంట్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రతి గురుకుల పాఠశాల, విద్యాసంస్థకు ఖేలో ఇండియా కార్యక్రమం గురించి తెలియజేయాలని, విద్యార్థులు, యువతను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేస్తూ టార్చ్ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ ర్యాలీల ద్వారా క్రీడలపై అవగాహన కల్పించి, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైని సాయి శివాని, డి.ఆర్.ఓ ఎ.నిర్మల, డి. వై. ఎస్.ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హిందీ రాష్ట్రాల పెత్తనం కొరకే డిలిమిటేషన్ బిల్లు?

పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, హుస్నాబాద్..

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 28 : కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న డిలిమిటేషన్ బిల్లు దక్షిణాది రాష్ట్రాలపై కుట్రపూరిత వైఖరితో విపక్ష పార్టీలను దెబ్బతీసేందుకే ఈ బిల్లు తీసుకొని రావడం జరుగుతుందని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో గతంలో, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుటుంబ నియంత్రణ విషయంలో ఉత్తరాది రాష్ట్రాలలో రాజకీయ వ్యవస్థ,అధికారులు, ప్రజలు నిబంధనలు నిర్లక్ష్యం చేయడంతో ఆ రాష్ట్రాల జనాభా వివరీతంగా పెరిగిందన్నారు.ఒక ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రస్తుతం 25 కోట్ల జనాభా ఉన్నారని దేశంలో జనాభా పెరిగితే ఆహారం, విద్య, ఉపాధి సరైన వనరులు అందుబాటులో ఉండవని చెప్పిన ఈ రెండు



ప్రభుత్వాలు ఎందుకు ఉత్తరాది రాష్ట్రాలలో జనాభాను ఎందుకు నిలువరించలేకపోయాయని ప్రశ్నించారు.డిలిమిటేషన్ బిల్లు పాస్ అయితే హిందీ రాష్ట్రాల పెద్దరికం కింద దక్షిణాది రాష్ట్రాలు బానిసగా పని చేయవలసిందేనన్నారు.ఇది దేశ విభజనకు కూడా దారి తీయొచ్చని,ఇప్పటికే బీజేపీ పార్టీ కులం,మతము, భాష, ప్రాంతాల పేరిట దేశాన్ని ముక్కలు చేస్తుందన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆమోదం పొందిన విషయం తెలిసిందేనని,ప్రస్తుతం లోక్సభలో ఉన్న 543 ఎంపీ సీట్లలో మహిళలకు 33% శాతం కేటాయించి ఇంకో 25 ఏళ్ల వరకు లోక్ సభ సీట్ల పెంపును పెంచవద్దని బిఎస్పి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.సీట్లు పెరిగితే రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని ఇప్పటికే ఐదు శాతం జనాభా ఉన్న అగ్రవర్ణాల చేతులలో అత్యున్నత పదవులు,మరియు మరియు సంపద వారి చేతిలోనే ఉందన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో బిజెపి పార్టీకి ఓటమి తప్పదని దేశంలో ఆ పార్టీ కనుమరుగే అవకాశాలు ఉన్నాయని కుట్రపూరితంగా అందుకోసమే ఈ బిల్లును తీసుకొస్తున్నారన్నారు.ఇప్పటికే ఎన్నికల వ్యవస్థను బ్రష్టు పట్టించిన అధికారులకే మళ్లీ నియోజకవర్గాల విభజన అప్పజెప్పి ముక్కలు చేసేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని,దేశంలో విపక్ష పార్టీలు లేకుండా జరుగుతున్న ఇదొక పెద్ద కుట్రని అన్ని పార్టీలు యువత,మేధావులు నడుంబిగించాలని బీఎస్పీ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎలగందుల శంకర్, డేగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో
ఇల్లు దగ్ధం

- సిలిండర్ పేలి చెలరేగిన మంటలు
- బంగారం, నగదు, వస్తువులు కలిపి 6 లక్షల వరకు నష్టం



జన్నారం, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు పూర్తిగా దగ్ధం అయిన సంఘటన మండలంలో జరిగింది. గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలంలోని కిష్టపూర్ గ్రామనికి చెందిన జోగు సత్యనారాయణ తన కుమారునికి నవోదయ పరీక్ష వుండడంతో శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో పాటు మండలకేంద్రానికి వెళ్లారు. వెళ్లిన అనంతరం ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్గి మంటలు రావడంతో ఇంట్లో వున్న గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధం అయ్యింది. ఇంట్లో వున్న బంగారు ఆభరణాలు, నగదు, వస్తువులు మొత్తం కలిపి సుమారు 6 లక్షల వరకు నష్టం జరిగిందని కుటుంబ సభ్యుల ఒంటిపై ఉన్న కట్టు బట్టలు తప్ప ఏమీ మిగలలే దని వారు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ వెంటనే తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పివేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం ఈ కుటుంబానికి తగిన న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.

టీయూడబ్ల్యూజే-ఐజేయూ మహాసభలకు కలెక్టర్, డీపీఆర్వోకు ఆహ్వానం

నిర్మల్, నవంబర్ 28 : విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) నిర్మల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న నిర్వహించనున్న జిల్లా మూడో మహాసభలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) విష్ణువర్ధన్‌ను కలిసి మహాసభలకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మహాసభలను నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. మహాసభలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే-



-ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వేణుగోపాల్, అశోక్, జిల్లా సామాజిక మాధ్యమాల సమన్వయకర్త యోగేష్ కుమార్, సభ్యుడు బోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజా పాలనలో పేద ప్రజల అభ్యున్నత కోసమే మా పాలన

భూపాలపల్లి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని ఘనపూర్ మండలంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలు గ్రామాల్లో పర్యటించి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మైలారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు 2డీఎఇ ఇళ్ల పట్టాలను అందజేశారు.
అనంతరం మైలారం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాల్లో అంగన్వాడీ భవనాలు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, చేయూత పింఛన్లు వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని ఎమ్మెల్యే గారు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ చరిత్రను భావితరాలకు తెలియజేయడమే దీక్షా దివస్ లక్ష్యం

- నవంబర్ 29న అలుగునూరు సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలి
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, పుట్ట మధు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 28 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టమని,2009 నవంబర్ 29న కేసీఆర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు నాంది పడిందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రను, రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలను నేటి యువతకు, భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లు, జనసమీకరణ, రవాణా, పార్కింగ్ తదితర అంశాలపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వొడితల సతీష్ కుమార్, పుట్ట మధు, రవీందర్ రావు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు నాంది 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారని వినోద్ కుమార్ గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కులు, భవిష్యత్తు కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో ఉద్యోగాల విషయంలో ఫ్రీజోన్ వివాదం తెలంగాణ యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే స్థానికుల హక్కులకు రక్షణ ఉంటుందని కేసీఆర్ భావించి ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమయ్యారని వివరించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రభుత్వాలు మారడం సహజమని, అయితే తెలంగాణ ప్రజల ఆకాంక్షలు,హక్కులు, అభివృద్ధి విషయంలో రాజీ పడకూడదని అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొంది, ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు.
అలుగునూరు సభకు భారీగా తరలిరావాలి
నవంబర్ 29న కరీంనగర్ నమీవంలోని అలుగునూరులో నిర్వహించనున్న దీక్షా దివస్ బహిరంగ సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారన్నారు.దివస్ సభకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ తో పాటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

దౌల్తాబాద్,నవంబర్ 28(విజన్ ఆంధ్ర): దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బ్యాగరీ శంభులింగం, ఉపాధ్యక్షుడిగా అబ్బాగౌని భాస్కర్ గౌడ్, గౌరవాధ్యక్షుడిగా లింగాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గణేష్ పంచమి, కోశాధికారిగా ముద్రకోల్ల యాదగిరి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పోతుగంటి దుర్గారెడ్డి, తుమ్మల లాలూ, బొల్లం రాజేష్, కేంసారం నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శంభులింగం మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమానికి కృషి చేస్తానని, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఉపాధ్యక్షుడు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పత్రికా విలువలను కాపాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గౌరవాధ్యక్షుడు లింగాల రాజిరెడ్డి మాట్లాడుతూ గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన తనకు సహకరించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై గౌరవాధ్యక్షుడిగా కూడా అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

మానవత్వం చాటిన మంగపేట ఫోటోగ్రాఫర్లు

- అనారోగ్యంతో బాధపడుతున్న ఫోటోగ్రాఫర్‌కు అసోసియేషన్ అండ

మంగపేట నవంబర్ 28 విజన్ ఆంధ్ర రిపోర్టర్ : మంగపేట మండలం బోరు నర్సాపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ ఇర్సవడ్ల సుదర్శన్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. రోజు విడిచి రోజు వరంగల్‌లోని అజరా ఆసుపత్రికి వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి.

ఈ విషయం తెలుసుకున్న లిమంగపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్‌లి సభ్యులు స్పందించారు. శనివారం అసోసియేషన్ అధ్యక్షుడు

వడ్లకొండ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సుదర్శన్‌కు లిరూ. 8 వేలలి నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.కష్టాల్లో ఉన్న సభ్యులను సంఘం తరఫున ఎల్లప్పుడూ ఆదుకుంటామని అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కపెల్లి రాజేష్, ఆర్గనైజర్ పూజరి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు అక్కపెల్లి నరేష్, గౌరవ సలహాదారులు వడ్లకొండ వీరయ్య,



మండల ప్రధాన కార్యదర్శి ఇప్పాల నరేష్, కోశాధికారి ఉగ్గుమల్ల గణేష్, ఉపాధ్యక్షుడు పసుపులేటి రాజశేఖర్, బండి రాకేష్, ఎస్.రవి, మాటూరి సాయి కుమార్, జాడి యుగేందర్, దిడ్డి శ్రీనివాస్, గూడురు ప్రవీణ్, కోర్స రాకేష్, వడ్లకొండ పూర్ణ చందర్, ఎన్ఆర్ నాని తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు దూరం.. క్రీడలే యువతకు ఆధారం

- డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్

- 2026. 7,000 మందికి పైగా క్రీడాకారులు..

- 27 పోటీ క్రీడాంశాలు, 2 ప్రదర్శన క్రీడాంశాలు. 6 నగరాలు.. 20 వేదికల్లో జాతీయ స్థాయి క్రీడా సంబరం

భూపాలపల్లి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) దేశంలోని యువ క్రీడా ప్రతిభను వెలికితీసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దడంతో పాటు, యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026 నిర్వహణకు సర్వం సిద్ధం చేస్తోంది. డిసెంబర్ 11 నుంచి 22 వరకు 12 రోజుల పాటు రాష్ట్రంలోని ఆరు ప్రధాన నగరాల్లో ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నారు.

లిమత్తుకు దూరం.. క్రీడలే యువతకు ఆధారంలి అనే సందేశంతో క్రీడా సంబరాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. యువతను మాదకద్రవ్యాల వంటి వ్యసనాలకు దూరంగా ఉంచి, క్రీడల వైపు మళ్లించడం ద్వారా ఆరోగ్యవంతమైన, చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి ఈ క్రీడలు దోహదపడనున్నాయి. క్రీడలను కేవలం పోటీలకే పరిమితం చేయకుండా, సామాజిక మార్పునకు, యువతలో సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఒక శక్తివంతమైన వేదికగా వినియోగించనున్నారు.

లిదేశవ్యాప్తంగా 7,000 మందికి పైగా యువ క్రీడాకారులులి

ఈ క్రీడా పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 7 వేల మందికి పైగా యువ క్రీడాకారులు పాల్గొననున్నారు. మొత్తం 27 పోటీ క్రీడాంశాలతో పాటు రెండు ప్రదర్శన క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. దేశంలోని యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి, వారికి జాతీయ స్థాయిలో తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశాన్ని కల్పించడంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కీలక పాత్ర పోషించనున్నాయి.

లిఆరు నగరాలు.. 20 క్రీడా వేదికలులి

తెలంగాణలోని 33 జిల్లాల పరిధిలో ఎంపిక చేసిన 20 క్రీడా వేదికల్లో పోటీలు నిర్వహించ నున్నారు. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉండగా, హనుమకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లోనూ వివిధ క్రీడాంశాలకు సంబంధించిన పోటీలు జరగనున్నాయి.

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, గచ్చిబౌలి స్పోర్ట్స్ కాంప్లెక్స్, కేవీబీఆర్ ఇండోర్ స్టేడియం, ఉస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రోమ్, హుస్సేన్ సాగర్, హకీంపేట స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ వంటి ప్రముఖ క్రీడా వేదికలు ఈ జాతీయ స్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇతర నగరాల్లోనూ అందుబాటులో ఉన్న క్రీడా మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

లిక్రీడలతో యువతకు స్ఫూర్తి.. డ్రగ్స్ రహిత తెలంగాణకు పిలుపులి

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026 వేదికల బ్రాండింగ్, ప్రచార కార్యక్రమాల్లో క్రీడల ప్రాధాన్యతతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలన ఆవశ్యకతను ప్రధానంగా చాటిచెప్పనున్నారు. ఇందుకోసం యువతను ఆకట్టుకునేలా పలు సందేశాత్మక నినాదాలను రూపొందించారు.

- యువత ఫిట్‌గా ఉండాలి.. తెలంగాణ డ్రగ్స్ ఫ్రీగా ఉండాలి.
- క్రీడలతో యువశక్తికి దిశ.. మత్తు పదార్థాలకు అడ్డుకట్ట.
- ఆటే అలవాటు.. ఆరోగ్యమే ఆస్తి.
- మత్తు వద్దు.. ఆట ముద్దు.
- ఐక్యతే లక్ష్యం.. క్రీడలే మార్గం.
- గెలుపు కోసం ఆడాలి.. మత్తుకు దూరంగా ఉండాలి.

అను ఈ నినాదాల ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించనున్నారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని యువతకు పిలుపునివ్వనున్నారు.

లిజాతీయ స్థాయిలో తెలంగాణ ప్రత్యేకతను చాటేలా బ్రాండింగ్లి

భారత ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా , ఫిట్ ఇండియా ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో క్రీడల నిర్వహణ, ప్రచారం, బ్రాండింగ్ కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, చారిత్రక వైభవం, సంప్రదాయాలు, ఆధునిక క్రీడా మౌలిక సదుపాయాలు, క్రీడాస్ఫూర్తి ప్రతిబింబించేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. తద్వారా జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రత్యేకతను, ఆతిథ్య సామర్థ్యాన్ని చాటిచెప్పనున్నారు.

లిఒలింపిక్స్ లక్ష్యంగా యువ క్రీడా ప్రతిభకు వేదికలి

దేశంలో క్రీడా సంస్కృతిని విస్తరించడం, గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించడం, వారికి తగిన అవకాశాలు కల్పించడం ఖేలో ఇండియా కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. లిఇండియా రెడీ ఫర్ ఒలింపిక్స్లి లక్ష్య సాధనలో భాగంగా భవిష్యత్తులో ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ క్రీడా వేదికలపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించగల ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఈ పోటీలు దోహదపడనున్నాయి.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే క్రీడాకారులు, కోచ్‌లు, సాంకేతిక సిబ్బంది, నిర్వాహకులు, క్రీడాభిమానులకు తెలంగాణ రాష్ట్రం ఘన స్వాగతం పలుకనుంది. క్రీడల ద్వారా యువతలో ఐక్యత, స్నేహభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమ సమాజ నిర్మాణానికి ఖేలో ఇండియా యూత్ గేమ్స్ -- 2026 ఒక ముఖ్యమైన వేదికగా నిలవనున్నాయి.

లితెలంగాణ జరూర్ ఆనా.. భారత యువ క్రీడా తారలకు తెలంగాణ ఆత్మీయ స్వాగతం.



సత్య దేవిని సన్నిధిలో భక్తుల వ్రతాలు

దండేపల్లి 28నవంబర్ (విజన్ ఆంధ్ర) : దండేపల్లి మండలం గూడెం సత్యదేవుని ఆలయంలో శనివారం రోజున కార్తీక బహుళ చవితి, సందర్భముగా శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. కార్తీక మాసము పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాతో పాటు సుదూర ప్రాంతాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో దర్శనార్థం విచ్చేసి నారు. సుమారు లి366లి మంది దంపతులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు చేసుకున్నారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించుకొని కార్తీక దీప దానాలు సమర్పించుకున్నా రు. భక్తుల సౌకార్యార్థమై తాగు నీటి వసతి కల్పించనైనది. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొన్నారు,

కాటారం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కాళేశ్వరం జోన్

– డీఐజీ అంబర్ కిషోర్ ఝా

కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కాటారం పోలీస్‌స్టేషన్‌ను శనివారం కాళేశ్వరం జోన్-× డీఐజీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా నమోదయ్యే నేరాలు,గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతల పరిస్థితి, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై వివరాలు కాటారం సీఐ భీమేష్, ఎస్ ఐ లు శ్రీనివాస్, మహేష్ లను అడిగి తెలుసుకున్నారు.

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని, సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం

- పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 28 : కార్తీక మాసం మండల దీక్ష సందర్భంగా శనివారం రోజున సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భక్తి చేపడుతున్న ఇరుముడి దీక్షలో భాగంగా తోడేటి రమేష్ స్వామి ఇంటివద్ద స్వాములకు భిక్ష కార్యక్రమం భక్తి పరవశ్యంతో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు భిక్షపెట్టడం ఎంతో పవిత్ర సేవగా భావిస్తూ స్వాములు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అయ్యప్ప నామస్మరణలు శరణు ఘోషలతో పరినర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మారోగింది స్వాములకు అన్నప్రసాదాలు పట్టించి ప్రసాదాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బోథ్ ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్ల పరిశీలన



బోథ్. నవంబర్ 28. విజన్ ఆంధ్ర : బోథ్ మండల కేంద్రంలో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.

ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో కలిసి ఆసుపత్రి భవనాన్ని సందర్శించి, ప్రారంభోత్సవానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, ఇతర అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రావడంతో బోథ్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవల పరంగా ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మిథిలేష్ కు పీజీ రేడియాలజీ విభాగంలో సీటు వచ్చినందున వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, గడ్డం సురేందర్, చందు, యండి సద్దాం, మురళి గౌడ్, మౌలానా తదితరులు ఉన్నారు.

మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కాళేశ్వరం జోన్- డీఐజీ అంబర్ కిషోర్ ఝా

మారుమూల ప్రాంతం కావడంతో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి



భూపాలపల్లి నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) మహాముత్తారం పోలీస్ స్టేషన్‌ను శనివారం కాళేశ్వరం జోన్-× డీఐజీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతను క్రమం తప్పకుండా పాటించాలని సిబ్బందికి సూచించారు.వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను క్రమపద్ధతిలో ఉంచాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్‌లో ఓ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి,అన్ని రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని సూచించారు. విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించడంతో పాటు స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం ఎస్ఐ,స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి కేసుల వివరాల ఆన్‌లైన్ నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు,గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతలు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. మహాముత్తారం పోలీస్ స్టేషన్ మారుమూల ప్రాంతంలో ఉన్నందున పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని డీఐజీ సూచించారు. సరిహద్దుల గుండా జరిగే అక్రమ రవాణా,ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం నిఘా కొనసాగించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీటర్ల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ,వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు.

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని,పోలీస్ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా సూచించారు.

బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేయండి

– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి

మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 28 విజన్ ఆంధ్ర భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తాండూరు మండల పదాధికారుల సమావేశం మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జిల్లా కార్యదర్శి మండల ఇన్చార్జి రాచర్ల సంతోష్ తో కలిసి మాట్లాడారు.భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలంగా నిర్మాణం చేయాలని కార్యకర్తలను కోరారు. మండలంలోని ప్రధాన సమస్యల మీద,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చర్చించారు. బిజెపి ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి, పులగం తిరుపతి, కేశెట్టి విజయ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నౌనూరి సుధీర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తుప్పాకుల చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్ధం మల్లేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఈర్ల సంతోష్, ఎండోమెంట్ సెల్ చొక్కాల నాగభూషణం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమూర్ల ప్రదీప్, తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కార్యదర్శి గాజే రాజేశం మండల ఉపాధ్యక్షులు కొండు రవి, రేవెల్లి శ్రీనివాస్, ట్రెజరర్ రాచర్ల సురేష్ , కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రావుల మధుకర్ ,బూత్ అధ్యక్షులు ఆవుల చందు,ఎమూర్ల ప్రవీణ్, వార్డ్ మెంబర్ దుర్గా చరణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పీఎం శ్రీ కుకునూరుపల్లి పాఠశాలకు ప్రథమ బహుమతి

కుకునూరుపల్లి, నవంబర్ 28,విజన్ ఆంధ్ర జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో 33 పాఠశాలలు పాల్గొనగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూరుపల్లి పీఎం శ్రీ విభాగం ప్రథమ బహుమతికి ఎంపికైంది. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు. ఈ ప్రదర్శనకు గైడ్ టీచర్‌గా బి. మహేష్ వ్యవహరించగా, విద్యార్థులు సూర్యప్రకాశ్ రెడ్డి, ప్రణీత్ కుమార్ తమ ప్రతిభను చాటారు. సైన్స్ ఉపాధ్యాయులు బాలకృష్ణ, మల్లారెడ్డి, చైతన్య ఆధ్వర్యంలో విద్యార్థులు చక్కటి ప్రదర్శన ఇచ్చి ప్రథమ బహుమతికి ఎంపికయ్యారు. ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్యతో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, గైడ్ టీచర్, సైన్స్ ఉపాధ్యాయులను అభినందించారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం తూకం వేయాలి

- ముబారాస్‌పూర్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ జహీరోద్దీన్

దౌల్తాబాద్, నవంబర్ 28(విజన్ ఆంధ్ర): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ జహీరోద్దీన్ సూచించారు. మండల పరిధిలోని ముబారాస్‌పూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో తూకం వేయాలని, కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.



పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

- అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు

- ఘనంగా జ్యోతిభా పూలే వర్ధంతి



లక్షెట్టిపేట నవంబర్,28(విజన్ ఆంధ్ర) : సంఘ సంస్కర్త, అన్ని వర్గాల వారికీ విద్యా అందించడానికి కృషి చేసిన మహాత్మా జ్యోతిభా పూలే ఆశయాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలను వ్యతిరేకించారని, సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలూ, రుగ్మతలు రూపుమాపడానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారని, బీసీలకు, దళితులకు చదువు అవసరమని గుర్తించి, వారికి చదువు నేర్పి బీసీ, ఎస్సీలకు చదువు నేర్పిన మొదటి గురువని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి ఆకనపల్లి శిల్పతి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు బైరం లింగన్న, కౌన్సిలర్లు బిరుదుల సత్యనారాయణ, బోడరాజు ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి వెంకటేష్, గుత్తికొండ శ్రీధర్, మాజీ కౌన్సిలర్ సురేష్ నాయక్, సీనియర్ నాయకులు దమ్మ నారాయణ, మాలెం చిన్నన్న, తొగరు ప్రభాకర్, సీపీఐ పట్టణ కార్యదర్శి ఆవునూరి వెంకటేష్, మినుముల జనార్ధన్, అడ్లూరి దేవేందర్, మామిడి సందీప్, రాయలింగు, కుశనపల్లి రాములు, మహేష్, అడ్లూరి హరీష్ తగరపు గంగయ్య, చాతరాజు రాజశేఖర్, పెండెం రాజశేఖర్, చుంచు రమేష్, చొప్పదండి రమేష్, సంతపురి కిషోర్, కోవా లక్ష్మణ్, ఆనే విశాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం అటవీ డివిజన్ లో వ్యూ లైన్ల ఏర్పాటు



జన్నారం, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : జన్నారం అటవీ డివిజన్ పరిధిలో అటవీశాఖ అధికారులు వ్యూ లైన్లను ఏర్పాటు చేస్తున్నారు.కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం పరిధిలోని జన్నారం అటవీ డివిజన్ కు చెందిన జన్నారం, ఇందనపల్లి, తాళ్ళపేట రేంజ్ ల అటవీ ప్రాంతాల గుండా వెళ్లే రహదారులు, పర్యవేక్షణ దారుల వెంట మొత్తం 116 కిలోమీటర్ల మేరకు ఇరువైపులా 10 మీటర్ల వెడల్పుతో వ్యూ లైన్ల ఏర్పాటు పనులు ప్రారంభించామని శనివారం
రోజున ఎఫ్డిఓ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల కు ఇరువైపులా పెరిగిన కలుపు మొక్కలు, పొదలు, గడ్డిని తొలగించడం మూలంగా వాహనదారు లకు వన్యప్రాణులు క్షుణ్ణం గా కనిపించడంతో పాటు, అవి దారులను దాటే సమయంలో ముందుగానే
వాటిని గుర్తించే అవకాశం ఉంటుందని తద్వారా వన్యప్రాణుల మరణాలను తగ్గించేందుకు, వాహనదారుల భద్రతను పెంపొందించేందుకు వ్యూ లైన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జంగిల్ సఫారీ ధ్వారా టైగర్ రిజర్వ్ ను సందర్శించే వారికి వన్య ప్రాణులు, పక్షులు క్షుణ్ణంగా కనిపిస్తాయని అంతేకాకుండా వ్యూ లైన్ల ఏర్పాటు పనుల ద్వారా దొంగపల్లి, సింగరాయిపేట్, చింతగూడ, మహమ్మదాబాద్, తాపాలపూర్, తాళ్ళపేట, ఇందనపల్లి తదితర గ్రామాలకు చెందిన సుమారు 300 మంది స్థానికులకు 15 రోజుల పాటు ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంతాలగుండా ప్రయాణించే వాహనదారు లు రోడ్డు ప్రమాదాలు జరగకుండా గంటకు 30 కిలోమీటర్ల వేగ పరిమితులను పాటిస్తూ అప్రమత్తంగా ప్రయాణించాలని కోరారు.

కోర్పోల్ గ్రామంలో ఐదుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- రూ.1.90 లక్షల ఆర్థిక సాయం మంజూరు..

- లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన గ్రామ అధ్యక్షుడు సంజయ్ కుమార్



చౌటకూర్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండలం పరిధిలోని కోర్పోల్ గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. గ్రామ అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.1,90,000 ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైనట్లు తెలిపారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందేలా కృషి చేయాలని నాయకులు తెలిపారు. ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, దానంపల్లి బాలయ్య, కటిక శంకర్, భోగిని సాయిలు, కటికే లక్ష్మణ్, పొట్టేల శ్రీనివాస్, మన్నె సుధాకర్, మోహన్, దానంపల్లి శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి, కాసాల మల్లారెడ్డి, గజాడ నరం రెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ మధుసూధన్

భిక్కనూర్ నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి డీఎస్పీ మధుసూధన్ భిక్కనూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భిక్కనూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె. నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లు, పెండింగ్ కేసులు మరియు దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలి. విధుల పట్ల క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేయాలి. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని డీఎస్పీ మధుసూధన్ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, అనిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్లుగా ఎన్నికైన వారికి ఘన సన్మానం



భిక్కనూర్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : భిక్కనూర్ మండలం కంచర్ల గ్రామానికి చెందిన పెంటల నర్సాగౌడ్, పెంజర్ల శేఖర్ పెద్దమల్లారెడ్డి సహకార సంఘం డైరెక్టర్లుగా ఎన్నికైన సందర్భంగా గ్రామస్తులు వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లకు గ్రామస్తులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తమ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు సొసైటీ డైరెక్టర్లుగా ఎన్నిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, నూతన డైరెక్టర్లు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, రైతుల సంక్షేమానికి, సహకార సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని నూతన డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు.

ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో ఘనంగా ఖేల్ మహోత్సవ్ వేడుకలు

- విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ హైస్కూల్ లో శనివారం రోజున ఆల్ఫోర్స్ ఖేల్ మహోత్సవ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించి, క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.విద్యార్థుల అద్భుతమైన కవాతు, క్రీడా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐకమత్యం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆల్ఫోర్స్ సంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు.

రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ



వేడుకల్లో ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రీడా స్ఫూర్తి, ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భిక్కనూర్‌లో వీధి కుక్కల స్వైరవిహారం..

- గొర్రెల కాపర్లకు కన్నీటి కష్టాలు!

-కుక్కల దాడిలో 32 మేక పిల్లలు మృతి.. సుమారు రూ. ఒక్క లక్ష పది వేల ఆర్థిక నష్టం

భిక్కనూర్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండల కేంద్రంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ బీభత్సం సృష్టించాయి. జీవనోపాధి కోసం గొర్రెల పెంపకంపై ఆధారపడిన గొర్రెల కాపర్లుపై తీవ్ర విషాదాన్ని నింపాయి. ఒక్కసారిగా మేక పిల్లలపై వీధి కుక్కలు గుంపుగా దాడి చేయడంతో ఏకంగా 32 మేక పిల్లలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనలో బాధిత రైతులు సిద్దిరాములు, రాములు సుమారు రూ ఒక్క. లక్షా పదివేలు వరకు నష్టపోయినట్లు అంచనా వేస్తున్నారు. రైతుల కళ్ల ముందే మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడంతో బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. అప్పులు చేసి, ఎంతో శ్రమించి పెంచుకున్న మేక పిల్లలు ఒక్కసారిగా మృత్యువాత పడటంతో తమ జీవనాధారమే దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులపై వీధి కుక్కల దాడులు జరుగుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. సమాచారం అందుకున్న మండల పశు



వైద్యాధికారి డాక్టర్, దివ్యశ్రీ సంఘటనా స్థలానికి చేరుకుని మృతి చెందిన మేక పిల్లలను పరిశీలించారు. బాధిత రైతుల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మృతి చెందిన మేక పిల్లలకు పోస్టుమార్టం నిర్వహించి, సంబంధిత నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. మిగిలిన పశువులను కుక్కల దాడుల నుంచి రక్షించుకునేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఘటనపై స్పందించిన తహసీల్దార్ సునీత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నజీముద్దీన్, లైవ్ స్టాక్ డాక్టర్, మోహిన్, గ్రామ పంచాయతీ సిబ్బంది,రమేష్ కాశీరాం, గ్రామ సర్పంచ్ రేఖ సుదర్శన్, సొసైటీ చైర్మన్ లింగాల రాజబాబు గౌడ్, సొసైటీ డైరెక్టర్ మానుకొండ చిరంజీవి సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. బాధిత రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేశారు.

అధికారులు ఇప్పటికైనా మేల్కొనాలి!

ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 32 మేక పిల్లలు వీధి కుక్కల దాడికి బలికావడం మండలంలో వీధి కుక్కల సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. కుక్కల బెడదతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు గ్రామపంచాయతీ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు మరియు పశుసంపదకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. మరోవైపు జీవనాధారమైన మేక పిల్లలను కోల్పోయిన సిద్దిరాములు, రాములు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరుచున్నారు.

జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనను ఘనంగా నిర్వహించాలి



--జిల్లా విద్యాశాఖాధికారి చంద్రయ్య

లక్షేట్టిపేట, నవంబర్ 28(విజన్ ఆంధ్ర) విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించనున్న జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు తగిన ఏర్పాట్లు చేసి, ఘనంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి చంద్రయ్య అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ చంద్రయ్య మాట్లాడుతూ... నిర్వహణ కమిటీ కో-కన్వీనర్‌కు, కమిటీ సభ్యులైన సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజ్ఞాన ప్రదర్శన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రదర్శనలో నాలుగు విభాగాల నుంచి మొత్తం 521 ప్రాజెక్టులు (ఎగ్జిబిట్స్) ప్రదర్శనకు రానున్నట్లు తెలిపారు. మొత్తం 521 మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించనుండగా, వారికి మార్గదర్శకులుగా గైడ్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకువాలన్నారు.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని వివరించారు.అనంతరం విద్యార్థుల బస కోసం బాలకలకు, బాలురకు వేర్వేరుగా పలు పాఠశాలల్లో వసతి ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సమావేశంలో డీఎన్ఓ రాజగోపాల్,ఏంఈఓ శైలజ, నస్పూర్ ఏంఈఓ చౌదరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, ఎస్ఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

రైతుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆలూరు బైపాస్ రోడ్డు ఆర్మూర్ మండలం మిడిదపల్లి ఆలూరు దెగం గ్రామాలలో రైతులను ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ సమస్యలను ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరవత్రి రాజశేఖర్ దృష్టికి తీసుకువచ్చారు సన్న వడ్లను పండించే రైతులకు క్వింటాలుకు 3 వేల నుండి 4 వేల వరకు మద్దతు ధర ప్రకటించాలన్నారు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని సరిపడా విత్తనాలను మరియు యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నడిపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత



ప్రభుత్వ పాలకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్ నూకల శేఖర్ టైలర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాహార్తి తీర్చేందుకు లింగాపూర్ సర్పంచ్ ముందడుగు

-లింగాపూర్ మండలం లోని గోపాల్‌పూర్ గ్రామంలో నీటి తొట్టెల నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ జాధవ్ రాజశేఖర్

లింగాపూర్ నవంబర్ 28(విజన్ ఆంధ్ర)లింగాపూర్ మండల కేంద్రంలోని గోపాల్‌పూర్ గ్రామంలో పశువుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు స్థానిక సర్పంచ్ జాధవ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నీటి తొట్టెల నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశువులు వ్యవసాయానికి, రైతుల జీవనోపాధికి ఎంతో ముఖ్యమైనవని, ముఖ్యంగా వేసవికాలంలో పశువులకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పశువులకు ఎక్కడపడితే అక్కడ నీటి కోసం ఇబ్బందులు ఎదురుకాకుండా గ్రామంలో అవసరమైన ప్రదేశాల్లో నీటి తొట్టెలను నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు పశుసంపద సంరక్షణకు కూడా



ప్రాధాన్యతనిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి అందుబాటులో ఉన్న వనరులతో అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. లిమనుషులకే కాదు.. మూగజీవాలకూ కూడా తాగునీరు అందించడమే మా లక్ష్యమని ఆయన అన్నారు. పశువులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా గ్రామస్తులు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోపాల్‌పూర్ గ్రామ నాయకుడు రాథోడ్ శ్రీరామ్ నాయక్, స్థానిక ప్రజలు రాథోడ్ బారత్, జాదవ్ భిక్కు జాదవ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణమ్మ ఆశీస్సులతో స్వాములకు నిత్యం అన్నప్రసాదం

- కల్వకుర్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో 41 రోజుల అన్నప్రసాద వితరణ

- గురుస్వామి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న నిత్యాన్నదానం

కల్వకుర్తి, నవంబర్ 28, విజన్ ఆంధ్ర: అన్నదానం మించిన దానం లేదు... అన్నం పరబ్రహ్మ స్వరూపం... అనే సూక్తిని నిజం చేస్తూ కల్వకుర్తి పట్టణంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వాములకు 41 రోజుల పాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. గురుస్వామి ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిత్యాన్న ప్రసాద కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగుతోంది.

అయ్యప్ప, శివ, హనుమాన్ మాలధారణ చేసిన స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటూ స్వామివారి సేవలో తరిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భజనలు, నామస్మరణతో భక్తిమయంగా మారుతోంది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ మారుమ్రోగుతున్న నినాదాలతో కల్వకుర్తి పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

శనివారం మధు గౌడ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

శనివారం చారకొండ మండలానికి చెందిన మధు గౌడ్ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయన ముందుగా స్వామివారికి ధూప దీపాలు వెలిగించి, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు. అనంతరం స్వాములకు భక్తితో బిక్ష వడ్డించడం



జరిగింది. పసందైన వంటకాలతో, శుచి శుభ్రతతో తయారు చేసిన అన్నప్రసాదాన్ని స్వాములకు వడ్డించారు. అన్నప్రసాదం స్వీకరించిన స్వాములు దాత మధు గౌడ్ ను ఆశీర్వదించారు. ఆయన కుటుంబానికి అయ్యప్ప స్వామి, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని, సకల శుభాలు చేకూరాలని దీవించారు. గురు స్వాములు, శివ, అయ్యప్ప, హనుమాన్ స్వాముల పాల్గొనడం ఈ కార్యక్రమంలో గురు స్వాములు, శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్లని దుస్తులతో, ఇరుముడితో, భక్తి పారవశ్యంతో స్వాములు ఆలయానికి చేరుకున్నారు. స్వామి శరణం అంటూ భజనలు, నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.

మాలధారణ చేసిన స్వాములకు అన్నప్రసాదం అందించడం అత్యంత పుణ్యకార్యమని, స్వాముల ఆశీస్సులు పొందడం కంటే గొప్ప భాగ్యం మరొకటి లేదని భక్తులు అభిప్రాయపడ్డారు.

అన్నదానమే మహాదానం: గురుస్వామి ఆనంద్ గౌడ్

అన్నప్రసాద వితరణ అనేది కేవలం భోజనం పెట్టడం మాత్రమే కాదని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ద్వారా పుణ్యం సంపాదించుకోవడం అని గురుస్వామి ఆనంద్ గౌడ్ తెలిపారు. 41 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు, పెద్దల జ్ఞాపకార్థం ఇలా అన్నదానం చేస్తే వారి కుటుంబానికి స్వామివారి కృప లభిస్తుందని చెప్పారు. అన్నదాతలు, భక్తులు ఈ నిత్యాన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, స్థానికులు గురుస్వామి ఆనంద్ గౌడ్ ను, దాత మధు గౌడ్ ను అభినందించారు.



బెస్ట్ హాస్పిటల్ అవార్డు అందుకున్న డాక్టర్ జగదీష్ మణికంఠ

నాగర్ కర్నూల్ జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) నవంబర్ 28నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జగదీష్ మణికంఠ గ్యాస్ట్రోఎంటరాలజి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ జగదీష్ మణికంఠకు బెస్ట్ హాస్పిటల్ అవార్డు లభించింది ఈయన దేశంలోనే ప్రముఖ వైద్య సంస్థ అయిన ఢిల్లీ ఎయిమ్స్ లో ఎంబిబిఎస్ ఎండి గ్యాస్ట్రో పూర్తి చేశారు వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తున్నారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు రోగులకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా కృషి చేస్తున్నారు వైద్య వృత్తి పట్ల అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్ జగదీష్ మణికంఠ,జూబ్లీహిల్స్ లో శుక్రవారం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు ల చేతుల మీదుగా బెస్ట్ హాస్పిటల్ అవార్డు అందుకున్నారు ఈ అవార్డు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ జగదీష్ మణికంఠకు శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యార్థిని దూషించిన టీచర్ పై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 28(విజన్ ఆంధ్ర) : అయ్యప్ప మాల ధరించిన విద్యార్థిని దూషించిన టీచర్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి లతో కలిసి మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిపై ఉపాధ్యాయురాలు అనుచితంగా ప్రవర్తించడం బాధాకరమన్నారు. విద్యార్థి అయ్యప్ప మాల ధరించి పాఠశాలకు వెళ్లగా, సదరు టీచర్ అతడిని పాఠశాల బయట నిలబెట్టి దూషించారని ఆరోపించారు. ఆ విద్యార్థిని దూషించిన టీచర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్



మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి రమేష్ గౌడ్, మహిళ పట్టణ అధ్యక్షురాలు వెలుగు మహేశ్వరి, పట్టణ ఎస్టీ సేల్ అధ్యక్షుడు ధరావత్ దేవేందర్, యూత్ ప్రెసిడెంట్ బాసనబోయిన మహేష్ యాదవ్, నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి,జిలకర సురేందర్, ఎనగందుల శ్రీను, నడిగడ్డ మధు,పట్టణ ఉపాధ్యక్షురాలు కందిమల్ల అనిత,తాటికాయల రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పర్యటన

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 28 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ పొద్దుటూరు విజయకుమార్ రెడ్డి ఆదివారం ఉదయం 9:30 గంటలకు ఆర్మూర్ క్లాక్ టవర్ ప్రక్కన ప్రతాపకు చెందిన దేవీ చికెన్ సెంటర్ ప్రారంభోత్సవం. అనంతరం 10 30 గంటలకు సిమ్రాజ్ పల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 11:15 గంటలకు తొండకూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. 12 గంటలకు మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో పాల్గొంటారు. 1.30 గంటలకు మామిడీ రమేష్ గారి పుత్రిక వివాహం తిరుమల గార్డెన్స్ ఆర్మూర్లో పాల్గొంటారు. 3.30 గంటలకు నుండి సాయంత్రం 7.30 గంటల వరకు ఆర్మూర్ లోని పివిఆర్ భవన్ లో నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అనుసరులకు అందుబాటులో ఉంటారు. ఆయా మండల పట్టణ గ్రామ వార్డుల ప్రజా ప్రతి నిధుల కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తో సమా వేశమవుతారు.

హుస్నాబాద్ పట్టణ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 11 మంది జూదరుల పట్టివేత

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారంతొ మేరకు ఎస్ఐ అండ్ స్టాఫ్ దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 11మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి నగదు రూ.24,200/-,5 మోటార్ సైకిళ్లు, 6 సెల్ ఫోన్లు, 104 పేకముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయనైనదని ఎస్ లక్ష్మారెడ్డి తెలిపారు.పట్టుబడిన వ్యక్తుల వివరాలను వెల్లడించారు.హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కుమార్, క్రాంతి, నరేష్ మరియు శ్రవణ్ పాల్గొన్నారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. అక్రమ పేకాట స్థావరాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలన్నారు.



శిఖర్ కైలాష్ టేక్డీ నర్మదేశ్వర్ ఆలయ వార్షికోత్సవానికి భక్తులు పెద్దఎత్తున తరలిరావాలి

-ఐదు రోజుల పాటు శిఖర్ కైలాష్ టేక్డీలో ఆధ్యాత్మిక శోభ

- నర్మదేశ్వర్ ఆలయ వార్షికోత్సవానికి భక్తులకు లింబాజీ బాపు మహారాజ్ వారి ప్రత్యేక ఆహ్వానం

-లింగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి భక్తులకు ఆహ్వానించిన పీఠాధిపతి శ్రీ లింబాజీ బాపు మహారాజ్

లింగాపూర్, నవంబర్ 28(విజన్ ఆంధ్ర) లింగాపూర్ మండలంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులందరూ భాగస్వాములు కావాలని శిఖర్ కైలాష్ టేక్డీ పీఠాధిపతి పూజ్యశ్రీ లింబాజీ బాపు మహారాజ్ అన్నారు. శనివారం లింగాపూర్ మండలంలో పర్యటించిన లింబాజీ బాపు మహారాజ్ లింగాపూర్, నడ్డంగూడ, పిక్లాతండా, హీరాపూర్, నిమ్మతండా, గోపాల్పూర్, లోడ్డిగూడ తదితర గ్రామాలను సందర్శించి భక్తులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా డిసెంబర్ 05 నుంచి 09వ తేదీ వరకు ఐదు రోజుల పాటు శిఖర్ కైలాష్ టేక్డీలోని శ్రీ నర్మదేశ్వర్ ఆలయంలో నిర్వహించనున్న ఆలయ కలశ ప్రతిష్ఠాపన వార్షిక మహోత్సవానికి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై, స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ మహోత్సవాన్ని భక్తులందరి సహకారంతో ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహారాజ్ లింబాజీ బాపు భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందిస్తూభగవంతుడిపై విశ్వాసం, ఆధ్యాత్మిక చింతన, ధర్మబద్ధమైన జీవనం, మానవతా విలువలు, విశ్వసృష్టిలో భగవంతుని ప్రాముఖ్యత వంటి అంశాలపై హితోపదేశం చేశారు. ప్రతి ఒక్కరూ భగవంతుడిపై నమ్మకంతో, మంచి మార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు. శిఖర్ కైలాష్ టేక్డీలో నిర్వహించనున్న ఈ ఐదు రోజుల ఆధ్యాత్మిక



మహోత్సవానికి లింగాపూర్ మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహారాజ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో లింగాపూర్ మండలంలోని రాథోడ్ కిరణ్ నాయక్, లింగాపూర్ జగదంబా దేవి ఆలయ పూజారి రాథోడ్ మంగీలాల్ మహారాజ్, జాధవ్ గణపత్ నాయక్, ఆడే హసిరం, జాధవ్ సక్కరాం, జాధవ్ జాదూ, రాథోడ్ భీమా మహారాజ్, రాథోడ్ ఈశ్వర్, జాధవ్ వినోద్, జాధవ్ విజయ్ కుమార్ మరియు వివిధ గ్రామాల నాయకులు, భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చౌటకూర్ మండల రైతులకు ముఖ్య సమాచారం

-యాసంగి సీజన్‌లో వరి పంట సాగు చేయవద్దు..

- ఆరుతడి పంటలకే విద్యుత్ సరఫరా!

చౌటకూర్, నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): చౌటకూర్ మండల పరిధిలోని రైతులకు విద్యుత్ శాఖ అధికారులు కీలక సమాచారం అందించారు. రాబోయే యాసంగి సీజన్‌లో వరి పంటలకు విద్యుత్ సరఫరా చేయడం జరగదని, రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఆరుతడి పంటలకు మాత్రమే విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా రైతులు ఈ సూచనలను పట్టించుకోకుండా వరి పంట సాగు చేస్తే, వారి వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. అధికారుల సూచనలను పట్టించుకోకుండా వరి సాగు చేసి, ఆ తర్వాత విద్యుత్ సరఫరా కోరితే తమ బాధ్యత ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండకపోవడం వల్ల వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున చౌటకూర్ మండలంలోని రైతులందరూ విద్యుత్ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకుని, ముందస్తు జాగ్రత్తగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో చౌటకూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల గణేష్ ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు నందికంటి రామచంద్ర రెడ్డి, రాజు,సర్పంచ్ మల్లారెడ్డి

వట్పల్లిలో డిసెంబర్ 6న మూలనివాసి

సంఘర్షణ సమితి ముఖ్య సమావేశం

టీ.లింగంపల్లిలో వాల్ పోస్టర్ ను విడుదల చేసిన నిర్వాహకులు.

విముఖ్య అతిథులుగా చిరంజీవులు రిటైర్డ్ ఐపిఎస్,బీసీ ఇంటెలెక్చువల్ ఫోరమ్ చైర్మన్, రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ అధ్యక్షులు సయ్యద్ మక్సూద్ అహ్మద్

మెదక్ / రేగోడు నవంబర్ 28 (విజన్ ఆంధ్ర): మూలనివాసి సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 6వ తేదీ, ఆదివారం నాడు వట్పల్లిలో జరుగబోయే ముఖ్య సమావేశం వాల్ పోస్టర్ ను టి.లింగంపల్లిలో సర్పంచ్ ఆనందం, సామాజిక సేవకులు సంతోష్ రావు, పోచారం ఉప సర్పంచ్ సాగర్, సీనియర్ నాయకులు రాచప్ప చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సమావేశం ఆదివారం ఉదయం 10:30 గంటల నుండి శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఈ సమావేశం జరుగుతుందని తెలిపారు. సామాజిక చైతన్యం, సమానత్వం, సామాజిక న్యాయం మరియు మూలనివాసి ఐక్యత అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరమ్ చైర్మన్, రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ అధ్యక్షులు సయ్యద్ మక్సూద్ అహ్మద్. హాజరుకానున్నారు. వక్తలుగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ మాజీ జాతీయ చైర్మన్ ఎస్. చంద్రయ్య,ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రశాంతి తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సమావేశంలో బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు,కుల గణన, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగ సంఘాలు,న్యాయవాదులు, జర్నలిస్టులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మూలనివాసి సంఘర్షణ సమితి కోరింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మన్నే హరి క్రిష్ణ,అనిల్, హరికృష్ణ యోధ,శివ శంకర్,లాజర్,ప్రశాంత్,వసంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి ప్రత్యామ్నాయ ఆర్థిక వనరుల సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- వాతావరణ మార్పులను తట్టుకునేలా, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే ప్రాజెక్టులు రూపొందించాలి :

- రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి డా. టి.కె. శ్రీదేవి

మహబూబ్‌నగర్ : మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేవలం ప్రభుత్వ నిధులు, ఆస్తి పన్నులపైనే ఆధారపడకుండా బ్యాంకులు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలు, ఇతర ఆర్థిక సంస్థల ద్వారా ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను సమీకరించుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి డా. టి.కె. శ్రీదేవి సూచించారు. వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యంతో పాటు, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగించే పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను రూపొందించాలని అన్నారు.

శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణాభివృద్ధి, బాహ్య ఆర్థిక సహాయంతో చేపట్టే ప్రాజెక్టుల రూపకల్పన, అమలుపై కార్పొరేటర్ లు,కౌన్సిలర్ లు,మున్సిపల్ కమిషనర్ లు,కార్పొరేషన్,మున్సిపాలిటీ ల అధికారులు,సిబ్బందికి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

పట్టణీకరణకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు

తెలంగాణలో పట్టణీకరణ వేగంగా పెరుగుతున్నదని, రాష్ట్ర జనాభాలో సుమారు 52 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని శ్రీదేవి తెలిపారు. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలు, మున్సిపల్ కార్పొరేషన్లు, చిన్న మున్సిపాలిటీల అవసరాలు, జనాభా, ఆర్థిక సామర్థ్యాన్ని బట్టి ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.

తెలంగాణ రైజింగ్--2047 విజన్‌లో భాగంగా పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, 2034ను మధ్యంతర లక్ష్యంగా నిర్దేశించుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అదనపు ఆదాయాన్ని సమకూర్చేలా అభివృద్ధి చేయడమే లక్ష్యమని వివరించారు.



132 మున్సిపాలిటీలకు రూ. 15 కోట్ల చొప్పున నిధులు

గతంలో అమృత్, స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్ వంటి పథకాల ద్వారా అందిన నిధులతో పట్టణాల్లోని అన్ని అవసరాలను పూర్తిస్థాయిలో తీర్చడం సాధ్యం కాలేదని పేర్కొన్నారు. దీని నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది నుంచి 132 మున్సిపాలిటీలకు ఒక్కొక్కదానికి కనీసం రూ. 15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

యూఐడీఎఫ్ ద్వారా రూ. 2,800 కోట్ల ప్రాజెక్టులు

కేంద్ర ప్రభుత్వ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (యూఐడీఎఫ్) నిధులను సమర్థంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని శ్రీదేవి వివరించారు. ఇతర రాష్ట్రాలు వినియోగించుకోని నిధులను సమీకరించి, మూడేళ్ల కాలానికి అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణకు సుమారు రూ. 2,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు పొందగలిగామని తెలిపారు.

మహబూబ్‌నగర్‌లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు రూ. 600 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. సాధారణ బ్యాంకు రుణాలపై 8 నుంచి 9 శాతం వడ్డీ ఉండగా, యూఐడీఎఫ్ ద్వారా సుమారు 4.15 శాతం వడ్డీకే నిధులు లభించే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో విలీన గ్రామాలకు కూడా భూగర్భ డ్రైనేజీ సదుపాయాలు కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

వరంగల్ తరహాలో భారీ ప్రాజెక్టులకు ప్రణాళికలు

వరంగల్‌లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటుకు రూ. 5,200 కోట్ల భారీ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేసినట్లు శ్రీదేవి తెలిపారు. గతంలో స్మార్ట్ సిటీ పథకం కింద ఐదేళ్లలో రూ. 500 కోట్లు మంజూరైతే, అందులో రూ. 300 కోట్లు మాత్రమే వినియోగించారని పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్ కూడా భవిష్యత్తులో వరంగల్ తరహాలో భారీ అభివృద్ధి ప్రాజెక్టులను సాధించాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సంప్రదాయ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలను గుర్తించి, ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగంతో అదనపు ఆదాయం

వరంగల్‌లో రోజుకు సుమారు 210 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసి, అందులో 40 మిలియన్ లీటర్ల నీటిని తిరిగి వినియోగించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో రైలు పెట్టెల శుభ్రత, జాతీయ సాంకేతిక విద్యాసంస్థ, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు అవసరాలకు ఈ నీటిని వినియోగించే అవకాశాలున్నాయని వివరించారు.

దీనివల్ల తాగునీటి వినియోగం తగ్గడంతో పాటు, శుద్ధి చేసిన నీటిని విక్రయించడం ద్వారా మున్సిపాలిటీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. వరంగల్‌లో స్టార్మ్ వాటర్ డ్రైనేజీలు, చెరువుల పునరుద్ధరణ, ...